విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న
మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు
బ్యూరో, మండలాల , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో
ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను.
కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి
అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now!
9494117870

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

ఆదివారం, ఆగష్టు 24 2025 | మెదక్ | పేజీలు :4 వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 309

## ఆ బిల్లు ఓ ప్రహసనం,


# జేపీసీకి సభ్యుడిని నామినేట్ చేయం



**కోల్‌కతా:** తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజుల పాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులను పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే కొత్త బిల్లుపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మరోసారి విరుచుకుపడింది. ఈ బిల్లును పరిశీలించేందుకు ఏర్పాటు చేస్తున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీకి తమ పార్టీ సభ్యుడిని నామినేట్ చేసేది లేదని ఆ పార్టీ చీఫ్ , పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెలిపారు. బిల్లు ప్రవేశపెట్టే స్టేజ్‌లోనే 130వ రాజ్యాంగ సవరణ బిల్లును తాము వ్యతిరేకించామనీ, తమ దృష్టిలో జేపీసీ అనేది ఒక ప్రహసనమని అన్నారు. ఏఐటీసీ నుంచి పార్టీ తరఫున ఎవ్వరినీ నామినేట్ చేయడం లేదని ప్రకటించారు.కేంద్ర హోం మంత్రి అమిత్‌షా గత బుధవారంనాడు మూడు బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. కాన్‌స్టిట్యూషన్ (130వ సవరణ) బిల్లు-2025, గవర్న్‌మెంట్ ఆఫ్ యూనియన్ టెరిటరీస్ (సవరణ) బిల్లు-2025, జమ్మూకశ్మీర్ రీఆర్గనైజేషన్ (సవరణ) బిల్లు-2025ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులపై సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. బీజేపీయేతర ప్రభుత్వాలను అస్థిరపరచేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లులను తెస్తోందంటూ విపక్షాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. కొందరు విపక్ష సభ్యులు ఈ బిల్లుల ప్రతులను చించివేసి అమిత్‌షా వైపు విసిరేశారు. ఈ క్రమంలో బిల్లులను జేపీసీకి పంపుతున్నట్టు అమిత్‌షా ప్రకటించారు.బిల్లులతో ప్రజాస్వామ శకానికి చరమగీతం అమిత్‌షా ప్రవేశపెట్టిన బిల్లులపై మమతా బెనర్జీ తీవ్ర ఆక్షేపణ తెలిపారు. ఈ బిల్లులతో దేశంలో ప్రజాస్వామ్య శకం ముగిసినట్టేనని, న్యాయవ్యవస్థ స్వతంత్రతకు చరమగీతం పాడినట్టవుతుందని ఆరోపించారు. ఈ బిల్లులతో ప్రధానికి, హోం మంత్రికి అధికారులు వస్తాయని, ఈ చర్య సూపర్-ఎమర్జెన్సీని మించిపోయే చర్య అని అభ్యంతరం తెలిపారు. ఈ క్రూర మైన బిల్లులతో భారతదేశ ప్రజాస్వామ్యం, సమాఖ్య వ్యవస్థకు ఘోరీ కట్టినట్టమవుతుందని, ప్రతిపాదిత 130వ రాజ్యాంగ సవరణ బిల్లును టీఎంసీ నిర్ద్వంద్వంగా వ్యతిరేకిస్తోందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మమతా బెనర్జీ పేర్కొన్నారు.

## సూపర్ సిక్స్‌ను ఎగతాళి చేశారు


### సాధ్యం చేసి చూపించాం: ఏపీ సీఎం



**అమరావతి :** కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ఎగతాళి చేశారని, వాటిని అమలు చేయడం సాధ్యం కాదన్నారని, అయితే తాము వాటిని అమలు చేసి చూపించామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. చంద్రబాబు తాజాగా పెద్దాపురం నియోజకవర్గంలో పర్యటించారు. సీఎంకు స్థానిక నాయుకులు, ప్రజలు అఖండ స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు ప్రసంగించారు. 2047 నాటికి రాష్ట్రంలో ప్రతిఒక్కరి మొహంలో ఆనందం చూడాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.'గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది కానీ చెత్త ఎత్తే కార్యక్రమం చెయ్యలేదు. కూటమి ప్రభుత్వం ఏడు నెలలుగా ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇంట్లో చెత్త బయట పడేయటం వలన అంటూ వ్యాధులు ప్రభలుతున్నాయి. అక్టోబర్ రెండో తేదీలోపు 85టన్నుల చెత్తను సేకరిస్తాం. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది. 2047 నాటికి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరి మొహంలో ఆనందం చూడాలి' అని చంద్రబాబు అన్నారు.'ఉమ్మడి జిల్లా వాసులు చాలా సౌమ్యులు. ఇలాంటి చోట కూడా గతంలో రౌడీయిజం చేశారు. మేం పెద్దాపురంలో వేస్ట్ ఎనర్జీ ప్లాంటును ప్రారంభించబోతున్నాం. వర్షాకాలంలో దోమల వల్ల రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకుంటున్నాం. డ్రోన్స్ ఉపయోగించి రాష్ట్రంలో దోమల సమూల నివారణకు చర్యలు తీసుకుంటాం. సూపర్ సిక్స్‌ను ఎగతాళి చేశారు. సాధ్యం కాదు అన్నారు. సాధ్యం చేసి చూపించా. 2027లో పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. అమృత్ పథకంలో పెద్దాపురం, సామర్లకోట మున్సిపాలిటీల్లో 75 కోట్ల రూపాయలతో ఇంటింటికి మంచినీటి కుళాయి వేయిస్తాం. ఎన్డీఏకు పెద్దాపురం నియోజకవర్గం కంచుకోట. ఇక్కడ మరొకరికి అవకాశం ఇవ్వకూడద'ని చంద్రబాబు పేర్కొన్నారు

## అది సుప్రీం తీర్పు, నా వ్యక్తిగతం కాదు

### : హోం మంత్రికి సుదర్శన్ రెడ్డి కౌంటర్



**న్యూఢిల్లీ:** వామపక్ష తీవ్రవాదం బలపడటానికి సల్వా జుడుంపై సుదర్శన్ రెడ్డి ఇచ్చిన తీర్పు కారణ మంటూ కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, 'ఇండియా' ఉప రాష్ట్రపతి అభ్యర్థి బి సుదర్శన్ రెడ్డి శుక్రవారంనాడు స్పందించారు. తీర్పు ఇచ్చింది సుప్రీంకోర్టు అని, తాను వ్యక్తిగతంగా ఇచ్చిన తీర్పుకాదని ఆయన వివరణ ఇచ్చారు. డిబేట్‌లో డీసెన్సీ అనేది ఉండాలని, అయితే ఈ విషయంలో హోం మంత్రితో తాను డిబేట్ చేయదలచుకోవడం లేదని మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలను రెండు వ్యక్తుల మధ్య పోటీగా చూడరాదని, రెండు సిద్ధాంతాల మధ్య పోటీగానే చూడాలని ఒక ప్రశ్నకు సమాధా నంగా చెప్పారుఅమిత్‌షా ఏమన్నారంటే. .'ఇండియా' కూటమి అభ్యర్థిని ఉద్దేశించి అమిత్‌షా శుక్రవారంనాడు కేరళలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, రెడ్డి ఇచ్చిన సల్వాజుడం తీర్పుతో వామపక్ష తీవ్రవాదం బలపడిందని ఆరోపించారు. నక్సలైట్లకు గట్టి మద్దతుదారుడైన సుదర్శన్‌రెడ్డిని విపక్ష 'ఇండియా' కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసుకుందని అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లపై పోరాటానికి గిరిజన యువకులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'సల్వా జుడుం' చట్ట వ్యతిరేకం, రాజ్యాంగ విరుద్ధం అంటూ 2011లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తీర్పు ఇచ్చారని గుర్తుచేశారు. ఆయన ఆ తీర్పు ఇవ్వకుంటే, సల్వాజుడం అమల్లో ఉంటే నక్సలైట్ల ఉద్యమం 2020 నాటికే అంతమయ్యేదన్నారు. వామపక్షాల ఒత్తిడితోనే కాంగ్రెస్ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేసిందని ఆరోపించారు.కాగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే తమ అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్‌ను నిలబెట్టింది. ఇందుకు ప్రతిగా 'ఇండియా' కూటమి బి.సుదర్శన్ రెడ్డిని బరిలోకి దింపింది. నామినేషన్ల గడువు పూర్తికావడంతో ఇప్పుడు ముఖాముఖీ పోరు నెలకొంది. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగనుంది. అదే రోజు ఫలితాలు వెలువడతాయి.

### ఓయూ పరిధిలో ఈ నెల 25న

## ఎంబీఏ ప్రాక్టికల్ పరీక్షలు

**ఉస్మానియా యూనివర్సిటీ :** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ ప్రాక్టికల్ పరీక్షలను ఈ నెల 25న నిర్వహించనున్నట్లు బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం హెడ్ ప్రొఫెసర్ వై. జహంగీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ మొదటి సెమిస్టర్ (బ్యాక్‌లాగ్) ఐటీ కంప్యూటర్ ప్రాక్టికల్ ల్యాబ్ పరీక్షలను ఉదయం పది గంటల నుంచి సికింద్రాబాద్‌లోని వెస్లీ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తామని చెప్పారు. అభ్యర్థులు తమ హాల్‌టికెట్, ల్యాబ్ ప్రాక్టికల్ రికార్డ్ బుక్‌తో పరీక్షకు హాజరుకావాలని సూచించారు. వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్ ఎంఎస్ ఇయర్ ఇంటిగ్రేటెడ్ డ్యుయల్ డిగ్రీ ప్రోగ్రామ్ రెండు, నాలుగు, ఆరు, ఎనిమిదో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, బీఫార్మసీ రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 9వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

### యూరియా కొరత అధిగమించేందుకు

# సర్కార్ చర్యలు



**హైదరాబాద్:** రాష్ట్రంలో గతకొన్ని రోజులుగా యూరియా సమస్య హాట్ టాపిక్‌గా మారింది. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించడంలేదని అధికార పార్టీ ఆరోపిస్తుంటే.. మరో పక్క రాష్ట్ర బీజేపీ నేతలు అలాంటిదేమీ లేదని కొట్టిపడేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా రంగంలోకి దిగారు.యూరియాను ఎప్పటికప్పుడు సరఫరా కేంద్రాలకు తరలించేలా అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు.కొన్ని జిల్లాల్లో లారీ అసోసియేషన్స్ మధ్య ఏర్పడిన పోటీతో యూరియా రవాణా నిలిచిపోవడంతో.. ట్రాన్స్‌పోర్ట్ సమస్యను స్వయంగా మాట్లాడి పరిష్కరిస్తున్నారు మంత్రి తుమ్మల. రామగుండం యూరియా ఫ్యాక్టరీతోనూ మంత్రి నిరంతర సంప్రదింపులు జరుపుతున్నారు. శనివారం రామగుండం ఫ్యాక్టరీ ఎండీని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలవనున్నారు. కాగా, సాంకేతిక సమస్య కారణంగా రామగుండం ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఉత్పత్తి ప్రారంభం అయితే యూరియా సమస్య కొంతైనా తీరే అవకాశం ఉందని సర్కార్ భావిస్తోంది.

# స్పీకర్ నోటీసులు



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లోఉత్కంఠ రేపే పరిణామం చోటుచేసుకుంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు జారీ చేయడంతో మరోసారి రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ నోటీసులపై ఎమ్మెల్యేల స్పందన ఏంటి అన్నది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ ఫిరాయించిన 10మంది ఎమ్మెల్యేల్లో నిన్న ఐదుగురికి నోటీసులు పంపించారు. నేడు మరో ఐదుగురికి నోటీసులు ఇవ్వనున్నట్టు సమాచారం.కాగా, సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. కాగా, న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాత నోటీసులు ఇచ్చినట్టు తెలుస్తోంది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఐదుగురికి నోటీసులుఏం చేస్తారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. దీంతో, తెలంగాణ రాజకీయాలు మరోసారి చర్చనీ యాంశంగా మారాయి. అయితే, స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు నేతలు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుతారా? లేక రాజీనామా చేస్తారా? అనేది తేలాల్సి ఉంది.ఇక, బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరారంటూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి స్పీకర్ నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని ఆ నోటీసులలో పేర్కొన్నారు. అదేవిధంగా మరో నలుగురు ఎమ్మెల్యేలకు కూడా స్పీకర్ నుంచి నోటీసులు అందినట్లుగా సమాచారం.అయితే, స్పీకర్ ప్రసాద్ కుమార్ నోటీసులపై ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు వచ్చిన నోటీసులకు త్వరలోనే సమాధానమిస్తానన్నారు. తాను అసలు పార్టీ మారలేదని.. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లలేదని స్పష్టం చేశారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నానని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.

# బీహార్ లో అనుకూలమే



**హైదరాబాద్ :** బీహార్ ఎన్నికల్లో బీజేపీకి మంచి వాతావరణం ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హరిత ప్లాజాలో కిషన్‌రెడ్డి చిట్‌చాట్ లో మాట్లా డారు. ప్రస్తుతం కాంగ్రెస్‌కు అసలు ఒక ఎజెండా లేదన్నారు. రాహుల్ గాంధీ ఎందుకు పాదయాత్ర చేస్తున్నారో కూడా కాంగ్రెస్ నాయకులకే తెలియ దన్నారు. ఓట్లు లేవని, డబుల్ ఓట్లు ఉన్నాయని ఆయన విమర్శలు చేస్తున్నారని, లేకుంటే ఓట్లు నమోదు చేసుకోవాలని, రెండు ఓట్లు ఉంటే తొలగిస్తారని అన్నారు. తనకు తాను ఆటం బాంబు పెడుతున్నారని రాహుల్ ఫీల్ అవుతున్నారన్నారు. హైదరాబాద్ (లో కూడా చాలామందికి రెండు ఓట్లు ఉన్నాయని, వారు ఏదో ఒకచోట ఉంచుకోవాలన్నారు. అవినీతికి భయపడేవారే ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నారు తీవ్రమైన అవినీతి కారణంగా 30రోజులు జైల్లో ఉంటే పోస్టుకు రాజీనామా చేయాల్సిందేనని, జైల్లో ఉండి కూడా రివ్యూ చేస్తారని అంబేద్కర్ కు తెలిసి ఉంటే అప్పుడే రాజ్యాంగంలో ఈ చట్టాన్ని పొందుపరిచేవారమని కిషన్‌రెడ్డి అన్నారు. ఐదేళ్లకు పైగా జైలులో ఉండేలా శిక్ష పడినట్లయితే పార్టీలకతీతంగా ప్రధాని అయినా కేంద్ర మంత్రులు అయినా, ఎమ్మె ల్యేలు అయినా పదవి పోతుందనే బిల్లు ప్రవేశ పెట్టామని చెప్పారు. తామెందుకు ఈ చట్టంతో వారిని అనవసరంగా జైల్లో వేస్తామని, అవినీతికి భయపడే వారు ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లో ఇప్పుడు ఎన్నికలు పెడితే ఆ పార్టీని ప్రజలే ఓడిస్తారని కిషన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఇన్ సైడ్ గా అంతా సెట్ చేసుకుంటున్నామన్నారు.అధికార దుర్వినియో గం జరిగింది కాళేశ్వరం అంశంపై అధికార దుర్వినియోగం జరిగిందని కిషన్‌రెడ్డి అన్నారు. నిర్మాణంలో తప్పు చేశారని అనేక టీవీ డిబేట్లలో పలువురు రిటైర్ ఇంజినీర్లు చెప్పారన్నారు. ప్రాజెక్టులో లోపాలను మాత్రమే డ్యామ్ సేఫ్టీ అధికారులు చెబుతారని, అంతేకానీ అవినీతి గురించి వారు చెప్పరన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విచారణ సీబీఐకి ఇవ్వాలని లేఖ రాసింది, ఇప్పుడుస్టాండ్ మార్చుకుంది కాంగ్రెస్ అని అన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల విస్తీర్ణంలో

# వెసులుబాటు



**హైదరాబాద్ :** తెలంగాణలో పేదల సొంతింటి కలను నెరవేర్చడానికి ప్రభుత్వం తీసుకొచ్చిన కీలక కార్యక్రమం ఇందిరమ్మ ఇళ్ల పథకం. ఈ పథకం కింద.. సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోంది. అయితే.. ఇంటి విస్తీర్ణానికి సంబంధించి ప్రభుత్వం పెట్టిన ఒక నిబంధనపై ఇటీవల చర్చలు మొదలయ్యాయి. ప్రభుత్వం ప్రకారం.. ఇళ్లు 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోనే నిర్మించుకోవాలి. ఈ పరిమితి నిజంగా పేద కుటుంబాల జీవన అవసరాలను తీర్చగలదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.ఈటల రాజేందర్ ప్రతిపాదనలు.ఈ సమస్యపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. తన నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన సమస్యలను ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే.. హుజూరాబాద్‌లోని గతంలో నిర్మించిన ఇళ్లకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఇళ్ల నిర్మాణానికి ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న రూ. 5 లక్షలు సరిపోవని.. నిర్మాణ ఖర్చు దాదాపు రూ. 12 లక్షల వరకు అవుతోందని ఈటల వివరించారు. లబ్ధిదారులు సొంతంగా అదనపు డబ్బులు పెట్టుకోవాల్సి వస్తోందని ఆయన అన్నారు. ఇంటి విస్తీర్ణాన్ని పెంచాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు నిజంగా అవసరం ఉన్న పేదలకే దక్కేలా ఎంపిక ప్రక్రియలో పూర్తిస్థాయిలో పారదర్శకత పాటించాలని ఈటల సూచించారు. ఇంటి నిర్మాణం అనేది ఒక కుటుంబ కల.. కాబట్టి వాస్తు వంటి అవసరాల కోసం లబ్ధిదారులకు కొంత మార్పు చేసుకునే వెసులుబాటు ఇవ్వాలని కూడా ఆయన కోరారు. ప్రభుత్వానికి శక్తివంతమైన ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఉన్నందున.. నిజమైన అర్హులను గుర్తించడం కష్టం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదనలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూ లంగా స్పందించడం ప్రజల్లో ఆశలు పెంచింది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభు త్వం మరింత సానుకూలంగా వ్యవహరిస్తుందని మంత్రి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

మెదక్ టుడే
ఆదివారం, ఆగష్టు 24 2025

# చేగుంట తపస్ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు కోరుతూ తహసిల్దార్ కి వినతి పత్రం.




**చేగుంట ఆగస్టు 23 మెదక్ టుడే న్యూస్**
చేగుంట సిపిఎస్ రద్దు కోరుతూ తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. తపస్ మండల శాఖ అధ్యక్షుడు రావుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు మధునాల శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, చేగుంట మండలంలోని వివిధ పాఠశాలలో, సిపిఎస్ రద్దు కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం తపస్ సంఘము ఆధ్వర్యంలో కొనసాగించడం జరిగిందని , నేటి ప్రభుత్వంమేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పాతపెన్షన్ పునరుద్ధరించాలని, కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోనైనా సీపీఎస్ ఉద్యోగుల కష్టాలు తొలగి పోతాయని,సీపీఎస్ రద్దుచేసి పాతపెన్షన్ కల్పిస్తారనే ఉద్దేశంతో వేలాది మంది సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం లో చురుకుగా పాల్గొన్నారని,నూతనంగా ఏర్పాటు చేయబడిన తెలంగాణ రాష్ట్రములో పాతపెన్షన్ అమలు చేస్తారా? లేక నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగు తారా అంటూ అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఒక లేఖ రాసింది. కానీ, అప్పటి ప్రభుత్వం నూతన పెన్షన్ విధానంలోనే తాము కొనసాగుతామంటూ పిఎస్ఆర్డీఏతో ఒప్పందం చేసుకుందని, తెలంగాణలోని ఏ ఒక్క ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాన్ని కూడా సంప్ర దించకుండానే తెలంగాణ సీపీఎస్ ఉద్యోగులు నూతన పెన్షన్ విధానంలోనే కొనసాగుతారంటూ 2014 ఆగస్ట్ 23 న జీవో ఎం.ఎస్ నెం. 28 ఇచ్చి సీపీఎస్ ఉద్యోగులకు ఉరితాడు వేసింది అని,తెలంగాణ ఉద్యోగుల పాలిట శాపం గా మారిన జీవో నెం.28 రద్దుచేసి నేటి ప్రభుత్వం ఓ పి ఎస్ ను పున రుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ఉపాధ్యక్షురాలు బాలిశెట్టి రేఖ, జిల్లా బాధ్యులు పట్లూరి యాదగిరి,మండల ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, మండల ఉపాధ్యక్షురాలు అమరేశ్వరి, మండల బాధ్యులు రాధా, సంధ్యారాణి, మేముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, రఘుపతి, పీసీ బక్కప్ప, రాజేశ్వర్, ధనుంజయ, షిరిగే శ్రీనివాస్, జగదీశ్వర్, భవాని, శారద, శ్రీవాణి, రమాదేవి, పాల్గొన్నారు.

## చేగుంట గ్రామపంచాయతీ సఫాయి కార్మికులకు ఎనర్జీ డ్రింక్ ( ఫ్రూట్ జ్యూస్).పంపిణీ



**చేగుంట ఆగస్టు 23 మెదక్ టుడే న్యూస్**లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో చేగుంట గ్రామపంచాయతీ ఆఫీసు ప్రాంగణంలో సఫాయి కార్మికులకు ఎనర్జీ డ్రింక్ (ఫ్రూట్ జ్యూస్ )పంపిణీ చేయడం జరిగింది .ఎనర్జీ డ్రింక్ ని 30 మంది సఫాయి కార్మికులకు మరియు పంచాయతీ సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లయన్ శంభుని శ్రీనివాస్ మాట్లాడుతూ రోజు ఉదయమే 5 గంటల నుండి కార్మికులు దుమ్ముదూలిలో పనిచేస్తూ ప్రతికూల వాతావరణంలో సైతం సేవ చేస్తూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచే ఈ కార్మికులకు ఎంత సాయం చేసిన తక్కువే అని కొనియాడారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఈవో శ్రీ నరేష్ మాట్లాడుతూ మా పంచాయతీ సిబ్బందినీ గుర్తు పెట్టుకొని మరీ లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట వారు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరేష్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ శంభుని శ్రీనివాస్, జోన్ చైర్ పర్సన్ లయన్ ఆకుల సుఖేందర్,ఫాస్ట్ ప్రెసిడెంట్లు లయన్ వంటరి రామ్ రెడ్డి, లయన్ దాసోజు వీరబ్రహ్మం,లయన్ తుమ్మ శ్రీనివాస్, సభ్యులు లయన్ న్యాలపల్లి సతీష్ కుమార్, లయన్ ధలే అమరేంద, ల యన్ పులబోయిన రవి కుమార్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


## పేకాట స్థావరంపై మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి 5గురు అరెస్ట్, రూ. 78,927/- నగదు, 05 సెల్ ఫోన్లు స్వాధీనం.



**మెదక్.. కొల్చారం మండలం రెస్ట్ 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు ఏనుగండ్ల గ్రామ పరిధిలోని కమ్మరి దాతత్రి పొలంలో కొందరు పేకాట ఆడుతునరానే సమాచారంతో మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీస్లు దాడి నిర వ్వహించారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న 5గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారిని కొల్చారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి వారి వద్ద నుండి రూ. 78,927/- నగదు, 05 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్ప డే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. నిందితుల వివరాలు: శేరి సంగమేష్ ఆకుల నరేష్ అజ్జిగాల గోపాల్ కాటికే మహేందర్ అల్లే రమేష్

## సిజినల్ వ్యాధుల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి సర్దన పిహెచ్ఎంసి డాక్టర్ వినయ్ సుశీల్ హాస్టల్ వాడెన్ ఉమా అన్నారు






**హవేలీ ఘన్పూర్ మండలం ఆగస్టు 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** శుక్రవారం నాడు బిసి రెసిడెన్షియల్ బాలుర హాస్టల్లో వాడెన్ ఉమా ఆధ్వర్యంలో గత వారం రోజు నుండి భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వాటర్ నిల్వ ఉన్నచోట శు భ్రం చేసుకోవాలని ఆహారం పదార్థాల పట్ల జాగ్రత్త వహించాలని విద్యార్థులకు ఏమైనా సమస్యలు వస్తే వెంటనే హాస్పిటల్కు కన్సల్ట్ చేయాలని సర్దన పీహెచ్ఎంసి డాక్టర్ వినయ్ సుశీల్ కుమార్ విద్యార్థులకుసూచించారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ఉమా సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తేవ్యాధులు దరి చేరవు లికలెక్టర్ రాహుల్ రాజ్






**- ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన నిర్మించుకోవాలి**
**సీజనల్ వ్యాధులపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి**
**నార్సింగి మండల కేంద్రంలో సుడిగాలి పర్యటనల్లో కలెక్టర్ రాహుల్ రాజ్**
**- నార్సింగ్ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మండ్ల పురోగతి, గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, పల్లె దావకాన విస్తృత తనిఖీలు.**
**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా నార్సింగ్ మండలం రాష్ట 23 మెదక్ టుడే న్యూస్**
ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి సాధించాలని, ప్రజారోగ్య పరిరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.నార్సింగి మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఆస్పత్రి లో ఉన్న మందుల గదికి వెళ్లి నిల్వ ఉన్న వివిధ రకాల మందులను ఆయన పరిశీలించారు.మందుల నిల్వల రిజిస్టర్, సిబ్బంది హాజరు పట్టిక, ఓపి రిజిస్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఆసుపత్రి నిర్వహణపై.వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు మందుల జాబితాను చూశారు. పక్కనే ఉన్న టీకాల గదిలోకి వెళ్ళి ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన పలు వ్యాక్సిన్లను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలోని క్యాబోరేటరీ, ఇంజెక్షన్/ డ్రెస్సింగ్ రూమ్, ప్రసూతి గది, ఇన్ పేషెంట్ గదులను పరిశీలించారు. ఆస్పత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతాయని, గత నెలలో ఎన్ని జరిగాయని అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడుతూ వైద్య చికిత్సలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ
జిల్లాలో వారి నుంచి అతి భారీ వర్షాలు పడటం జరిగినదని మూడు రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టినవని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటివ్యాధులు, విష జ్వరాలు సోకే అవకాశం ఉన్నందున అలాగే గ్రామ ప్రజలు ఇంటిని, ఇంటి ఆవరణ ను శుభ్రంగా ఉంచుకోవాలని, పంచాయతీ సెక్రటరీలు ఆశా కార్యకర్తలు గ్రామాలలో ప్రతి ఇంటిని సందర్శించి నీరు నిలువకుండ తొలగిస్తున్నారని దోమల లార్వాలను సమూలంగా నిర్మూలించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని దోమలు, ఈగలు వాలకుండా పరిశుభ్రంగా ఇంటిని ఉంచుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలనీ ప్రజలకు హితవు పలికారు.
అనంతరం నర్సంపల్లి గ్రామంలో గ్రామ పారిశుద్ధ పనులను మరియు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులను, పల్లె దవకాన ను కలెక్టర్ పరిశీలించారు తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మించుకోవాలని , ప్రభుత్వం దశలవారీగా బిల్లులు జమ చేయడం జరుగుతుందని పేదవారి సొంతింటి కల నెరవేర్చుకోవాలని చెప్పారు. నరస పల్లి గ్రామ పరిసరాలను పరిశీలిస్తూ మీరు నిల్వ ఉన్న ప్రదేశాలను వెంటనే తొలగించాలని దోమలు పుట్టకుండా కుట్టకుండా చూడాలని దోమల లార్వాలను నిషేధించి ఫ్రైడే డ్రై డే సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పల్లె దావకానను పరిశీలించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సమయపాలన పాటించాలని రోగులతో మర్యాదగా మెలగాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు ను అందజేసిన కాంగ్రెస్ నాయకులు





**చే గుంట ఆగస్టు 23 మెదక్ టుడే న్యూస్**
వడియారం గ్రామానికి చెందిన డాక్టర్ మీర్ హబీబ్ అలీ కి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో 60 వేల రూపాయలు సీఎం ఆర్ ఎఫ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేయడం జరిగినది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు గీతకార్మికుడు అంకన్న గారి వెంకట గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మా వడియారం గ్రామానికి చెరుకు ముత్యంరెడ్డి కుమారుడు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఇప్పటి వరకు 16 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మికుడు వెంకట గౌడ్, దుబ్బాక యువజన నాయకుడు సాయికుమార్ గౌడ్, సాకలి అంజయ్య, మామిండ్ల బాలయ్య, నడి గొప్ప హరీష్, పోతల పెద్ద కృష్ణ, ఎరుకల ఎల్లం, బిస్కీ రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

# సైబర్ మోసల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- జిల్లా ఎస్పీ .డి. వి. శ్రీనివాస రావు



**మెదక్ ఆగస్టు 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్ జిల్లాలో ఈ మధ్య జరిగిన సైబర్ నేరలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు అవగాహనా కలపించాలానే ఉదేశ్యంతో జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఇంపర్సొనేషన్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, వంటి ముఖ్యమైన కేసుల గురించి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారుతూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు వివరాలు తెలుపుతూ బాధితుడు ఇన్స్టాగ్రామ్ లో ఒక ప్రకటన చూసి ఆ ప్రకటనకు ఆ వ్యక్తి తన ఆసక్తి కనబరుస్తూ మెసేజ్ పంపేను, వెంటనే అతడిని వాట్సాప్ గ్రూప్లో చేర్చారు. తరవాత మోసగాళ్లు ఒక లింక్ పంపి అనే నకిలీ ప్లాట్ఫామ్ ద్వారా పెట్టుబడి పెట్టమని ప్రలోభపెట్టారు.మొదట్లో, అతనికి లాభాలు చూపించి, బాధితుడికి నమ్మకం కలిగించేందుకు మొదట ?15,000 విత్డ్రా చేసుకోవడానికి అనుమతించారు. ఈ నకిలీ ప్లాట్ ఫామ్ నిజమైనదని నమ్మి, అతను దాదాపు ?25 లక్షలు పెట్టుబడి పెట్టాడు. తరువాత, అతను పెట్టిన పెట్టుబడిని వెనకి తీసుకోవడానికి ప్రయత్నించాడు. ఆ డబ్బులు రాలేదు, ఆ డబ్బులు కావాలంటే మోసగాళ్ళు అదనంగా ?15 లక్షలు రూపాయలను పెట్టుబడి పెట్టాలని డిమాండ్ చేశారు. అతను మోసపోయానని గ్రహించి 1930 కి కాల్ చేసి తన పిర్యాదును నమోదు చేసాడు లోన్ ఫ్రాడ్ యొక్క వివరాలు వెల్లడిస్తూ శంకరంపేట్-ఆ కు చెందన వ్యక్తి కి ఒక గుర్తు తెలియని నెంబర్ నుండి కాల్ వచ్చింది. మోసగాడు మాట్లాడుతూ నేను ధని/ ముద్ర లోన్ ఎక్సక్యూటివ్ ను అని పరిచయం చేసుకొని మీకు 2లక్షల లోన్ సాంక్షన్ అయిందని చెప్పాడు. మీకు లోన్ సాంక్షన్ కావాలంటే డాక్యుమెంట్ చార్జెస్ 5000 రూపాయలు కట్టాలి అని చెప్పాడు. బాధితుడు 5000రూపాయలు కట్టిన తరవాత అతనికి నమ్మించే విదంగా అతని పేరు మీద బాండ్ పేపర్ను పంపించేను.తరవాత ఈ కేవైసీ అప్డేట్ లేదు అది మీరు చేసుకుంటారా లేక మేము చేయాలా అని అడిగెను.దానికి 20,000 అవుతాయాన్ని చెప్పేను. అతనిని నమ్మించే విధంగా మీ యొక్క కేవైసీ డీటెయిల్స్ అప్డేట్ లేవు అని కనిపించే ఒక ఇమేజ్ ను పంపించేను, అతను అది నమ్మి మీరే చేయండి సార్ అని చేపి 20,000 రూపాయలను పంపేను. తరవాత రబీఐ అప్రూవల్ చార్జెస్ 24,000 రూపాయలు అవుతాయి అని చెప్పేను. ఈ చార్జెస్ కూడా మీ అకౌంట్ లో యాడ్ అవుతుందని చేపి నమ్మించాడు.వెంటనే 24,000 చెలించిన తరవాత అతనికి నమ్మించే విధంగా 2,24,000 రూపాయల చెక్కు యొక్క ఫోటో ను పంపించేను.సిబిల్ స్కోర్ తక్కువగా ఉంది 3 ఈఎంఐ లు ముందు గానే పే చేయాలని చెప్పేను. అది నమ్మి 18000 రూపాయలను పంపెను.ఇన్సూరెన్స్ చార్జెస్ మరియు జి.ఎస్.టి చార్జెస్ అని చేపి మరి కొంత డబ్బును కటించేను.ఈ విధంగా నమ్మించి మొత్తం 27,0000 రూపాయలను పంపిన తరవాత కూడా ఇంకా ఏదో ఒక కారణం చెప్తూ డబ్బులు అడుగసాగారు, బాధితుడు మోసపోయానని గమనించి సంబంధిత పోలీస్ స్టేషన్ కు వెళ్లి తన పిర్యాదును నమోదు చేసెను.శివంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక కేసు వివరాలు వెల్లడిస్తూ తన స్నేహితుడి వాట్సాప్ నుండి నేను హాస్పటల్ లో ఉన్న నాకు ఎమర్జెన్సీ గా కొంచెం డబ్బులు కావాలి అని మెసేజ్ వచ్చింది. హాస్పటల్ అని చెప్పే సరికి అది నమ్మి, సరే డబ్బులు పంపిస్తా అని చెప్పేను. నా బ్యాంకు అకౌంట్ పనిచేయడం లేదు ఇక్కడ ఒక వ్యక్తి ఉన్నాడు అతని నెంబర్ కు పంపు అని చేపెను అది నమ్మి 40,000 రూపాయలను ఆ నెంబర్ కు వేసెను.ఫోన్ చేసి అడిగే సరికి నేను డబ్బులు అడగలేదని నా మొబైల్ వాట్సాప్ లో ఏపీక్ ఫైల్ డౌన్లోడ్ చేసుకోవడం వలన యాక్ అయిందిని చెప్పెను వెంటనే మోసపోయామని గమనించి సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసేను.మీకు ఎవరైనా డబ్బులు పంపించామని మెసేజ్ ద్వారా అడిగినట్లుయితే ఫోన్ చేసి అడిగి తెలుసుకొని మాత్రమే పంపించాలి.ఎవరైనా అనుమానాస్పద కాల్స్ చేస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలి. ప్రజల భద్రత కోసం సైబర్ క్రైమ్ విభాగం 24 గంటలు అందుబాటులో ఉంటుంది. ఎవరైనా మోసపోతే వెంటనే 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలి అని జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
ఆదివారం, ఆగష్టు 24 2025

# పనుల జాతర ను సద్వినియోగం చేసుకోవాలిఅదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండలం ఆగస్టు 22 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**శుక్రవారం హవెలిగణపూర్ మండలం చౌట్లపల్లి గ్రామము పనుల జాతర కార్యక్రమములో అడిషనల్ కలెక్టర్ నగేష్ మరియు మండల స్పెషల్ ఆఫీసర్ విజయ లక్ష్మి ఎంపీడీఓ కృష్ణమోహన్ ,ఏపీఓ శ్రీనివాసరావు గ్రామస్తులు తో కలిసి పాల్గొనడం జరిగింది పనుల జాతర-2025 కార్యక్రమం ప్రారంభించారు. ఈ గ్రామసభలో ఆసక్తి గల లబ్దిదారులు పశువుల కొట్టాలు, వ్యక్తిగత సోక్ పిట్ల కోసం దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొని మాట్లాడుతూ....జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు నరేగ ఎంసిసి పనుల జాతరలో అర్హులైన వారందరూ తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. జాబ్ కార్డు లేనివారు పొందాలని, పనుల జాతర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే అర్హులైన లబ్ధిదారులు... పశువుల కొట్టాలు, మేకల షెడ్ లు,, చెక్ డ్యామ్‌లు, పౌల్ట్రీ షెడ్‌లు మొదలైన పనులు చేపట్టేందుకు ఈ పనుల జాతర కార్యక్రమంలో మంజూరి పొందవచ్చునన్నారు...



ప్రధానంగా మహిళల పాత్ర ముఖ్యమైనదని, మహిళా శక్తి సంఘాల ద్వారా కావలసిన పనులను చేపట్టవచ్చునని అన్నారు. వ్యక్తిగత సోక్ పిట్ లబ్ధిదారులు ముందుకు రావాలని



మంజూరు చేస్తామన్నారు. అత్యధికముగా ఎక్కువ రోజులు పనిచేసి ఎక్కువ వేతనాలు పొందిన ఉపాధి హామీ కూలీలను , కార్మికులను అదనపు కలెక్టర్ సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ డివిజన్ లో తనిఖీలు నిర్వహించిన

**- దక్షిణ రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవలి**

**మెదక్ ఆగస్టు 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ శనివారం అనగా ఆగస్టు 23 తేదీన ముదే?డ్ %-% సికింద్రాబాద్ సెక్షన్‌లో విస్తృతంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా జీఎం తో పాటు హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ సంతోష్ కుమార్ వర్మ, ఇతర సీనియర్ అధికారులూ ఉన్నారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ముదే?డ్ సికింద్రాబాద్ సెక్షన్‌లో రియర్ విండో ఇన్స్పెక్షన్ చేసి, రైలు పట్టాలు, సిగ్నలింగ్ వ్యవస్థలు, వంతెనలు, కీలక రైల్వే స్టేషన్ల భద్రతా అంశాలను సమీక్షించారు. జీఎం గారు బసర రైల్వే స్టేషన్‌లో పలు సౌకర్యాలు, బాహ్య ప్రదేశాల ఏరియాను పరిశీలించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద జరుగుతున్న స్టేషన్ అభివృద్ధి పనుల పురోగతిని జీఎం సమీక్షించారు. అనంతరం , నిజామాబాద్ రైల్వే స్టేషన్‌ను పరిశీలించిన జీఎం, అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద జరుగుతున్న పునర్వ్యవస్థీకరణ పనుల పురోగతిని పరిశీలించి,




ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, స్టేషన్ వెలుపల సర్క్యులేటింగ్ ఏరియాను పరిశీలించారు. అలాగే ఉదయం సమయంలో జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ నాందేడ్ %-% ముదే?డ్ సెక్షన్‌లో రియర్ విండో ఇన్స్పెక్షన్ నిర్వహించి రైలు పట్టాల భద్రతా అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాందేడ్ డివిజనల్ రైల్వే మేనేజర్ ప్రదీప్ లక్ష్మణరావు కమ్లే పాల్గొన్నారు. అనంతరం జీఎం నాందేడ్ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసి, ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, స్టేషన్‌లో



లభ్యమయ్యే సదుపాయాలను పరిశీలించారు. అనంతరం డీఆర్ఎంతో పాటు ఇతర సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, డివిజన్ చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. పర్యటనలో భాగంగా జీఎం వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కూలీలను కలిసి వారి సమస్యలు వినిపించుకున్నారు.

# మెదక్ లో అట్టహాసంగా ఈశా గ్రామోత్సవం వేడుకలు



**- గ్రామీణ క్రీడలను నిర్వహిస్తున్నందుకు ఈషా ఫౌండేషన్‌ని ప్రశంసించిన అదనపు ఎస్పీ మహేందర్**

**మెదక్ ఆగస్టు 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
శనివారం మెదక్ లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో 17వ ఈశా గ్రామోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ మహేందర్ ఎస్ జి ఎఫ్ కార్యదర్శి . నాగరాజు , ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెదక్, ప్రధానోపాధ్యాయులు, %ు%. మల్లేశం సంబంధిత క్రీడాకారులతో కలిసి. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆటగాళ్ళను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ గ్రామీణా ప్రాంతాల యువత కు, మహిళ లకు క్రీడలో ఆసక్తిని పెంచే లక్ష్యంగా ఈషా ఫౌండేషన్ గ్రామోత్సవ వేడుకలని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈశా ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న వాలీబాల్, త్రో బాల్ క్రీడా పోటీలలో గ్రామీణ ప్రాంతాలోని మహిళలు, యువత ఈ పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయిలో గెలిచి.. ఆ తర్వాత జాతీయస్థాయిలో కూడా గెలిచి మన జిల్లా పేరు నిలబెట్టాలన్నారు ఈశా ఫౌండేషన్ ఈరోజు నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో పురుషుల వాలీబాల్‌లో 27 జట్లు, మహిళల త్రోబాల్‌లో 7 జట్లు పాల్గొన్నాయని తెలిపారు. 2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవం, గ్రామీణ భారతదేశ స్ఫూర్తిని పునరుజ్జీవింప జేయడానికి ఉద్దేశించబడినది అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఇంకా తెలంగాణలలో 22 జిల్లాలలో ఈ పోటీలు నిర్వహించబడతాయని. అన్నారు. ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 21 వరకు క్లస్టర్ జిల్లా స్థాయి డివిజన్రాష్ట్ర స్థాయిఫైనల్దక్షిణ భారత దేశ రాష్ట్రాల పోటీ- 3 దశల్లో మ్యాచ్‌లు నిర్వహించబడతాయి. ప్రతీ స్థాయిలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు మెరిట్ సర్టిఫికెట్ మరియు నగదు బహుమానం ఉంటుంది. సద్గురు ఇంకా వేలాది మంది సమక్షంలో ఫైనల్ ఈవెంట్ ఈ ఏడాది సెప్టెంబర్ 21న ఈశా యోగా సెంటర్, కోయంబత్తూరులోని ఆదియోగి వద్ద జరగనుంది. విజేత జట్లకు ఈశా రిజువినేషన్ ట్రోఫీ ఇంకా నగదు బహుమతులు - వాలీబాల్ పురుషులు రూ. 5 లక్షలు, త్రోబాల్ మహిళలు రూ. 5 లక్షలు. మొత్తంగా కోటి






రూపాయలకు పైగా నగదు బహుమతులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆటగాళ్ళు, ఇంకా పోటీలను చూడడానికి వచ్చిన గ్రామస్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా వేడుకలో పాల్గొన్నారు

# ఎరువులను అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

**హన్వాడ :** బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ) మహబూబ్ నగర్ మండల యూరియా పంపిణీ కేంద్రాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎరువులను అధిక ధరలకువిక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలు కష్టాల్లో ఉన్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల ఇస్తే కనీసం మంచి నీళు ఇవ్వడం లేదని విమర్శించారు. ఇచ్చే నీళ్లు సరిగ్గా క్లోరినేషన్ చేయడం లేదని మండిపడ్డారు. యూరియా కోసం వచ్చిన రైతుల పట్ల చులకనగా మంత్రులు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ప్రభుత్వం రైతు వేదికలు కట్టిందని, కరెంటు , యూరియా, విత్తనాలు సకాలంలో ఇచ్చిందని గుర్తు చేశారు. బాధ్యత లేకుండా మాట్లాడుతున్న మంత్రి.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న సమయంలో నెలకొన్న పరిస్థితులను మళ్లీ కాంగ్రెస్ హయాంలో చూస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ రైతులను పంపిస్తు క్యూ లైన్‌లో నిలబెడుతున్నారని మంత్రి బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ మంత్రి తిరిగితే తెలుస్తదని సూచించారు. అధికారం ఉంది కదా ఏది పడితే అది మాట్లాడవద్దని హితవు పలికారు. ఎరువుల పంపిణీ కేంద్రం వద్ద ఒక వ్యక్తి మూర్ఛ వచ్చి పడి పోయిండు. అంబులెన్సుకు ఫోన్ చేస్తే సమయానికి రాలేదు. చనిపోతే ఎవరు బాధ్యత వహించాలని ప్రశ్నించారు. రామగుండంలో ఫ్యాక్టరీ చెడిపోతే కూడా పట్టించుకో లేదని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. నాటు వేసిన 10 రోజుల్లో




యూరియా వేయకుంటే దిగుబడి తగ్గుతదని, దీంతో రైతులు నష్టపోయే ప్రమాదముందని అన్నారు. ప్రభుత్వం చేసిన తప్పుకు ఉచితంగా యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్షాలకు, యూరియా కొరతతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించాలని కోరారు. తమ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు 90 శాతం పూర్తయ్యాయని, మిగతా పది శాతం పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వడం లేదని కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. మాజీ మంత్రి వెంట గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, హన్వాడ మాజీ ఎంపీపీ బాలరాజు, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గణేష్, శ్రీనివాస్ రెడ్డి, మల్లు నర్సింహా రెడ్డి, కొండ లక్ష్మయ్య, చెన్నయ్య, జంబులయ్య, రాఘవేందర్ గౌడ్, ఉన్నారు

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం. అని జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.




**మెదక్ ఆగస్టు 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** శనివారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో కాలుష్య నియంత్రణ మండలి, కేంద్ర కార్యాలయం వారు రూపొందించిన గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలని తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కాకుండా చూడాలని, పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అనుకూల మరియు సహజ రంగులు ఉపయోగించి తయారు చేసిన మట్టి విగ్రహాలని పూజించాలి అన్నారు. మట్టి గణపతే మహాగణపతి అని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించుట కొరకు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, ఆర్సి పురం - పర్యావరణ ఇంజనీర్ శ్రీ కుమార్ పాఠక, శ్రీ టి. రవీందర్, పర్యావరణ శాస్త్రవేత్త, మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.


# కూతురు మరణం తట్టుకోలేక తండ్రి సూసైడ్

**మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం ఆగస్టు 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలంలోని సర్దన గ్రామంలో పెల్లి కృష్ణ అతని కూతురు గత ఏడాది క్రితం అనారోగ్యంతో చనిపోయింది కూతురు మరణించడంతో అతను మనస్థాపానికి గురై శుక్రవారం రాత్రి ఇంట్లోంచి బయటకు వెళ్లి గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరి వేసుకున్నడు ఈ విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బందితో ఎస్ఐ నరేష్ పోస్టుమార్టం రిపోర్ట్ కొరకై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు



# సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి నివాళులు

**హైదరాబాద్ :**అనారోగ్యంతో కన్నుమూసిన సీపీఐ అగ్ర నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులు అర్పించనున్నారు. ఆదివారం ఉదయం 10:30 గంటలకు మగ్దూం భవన్‌లో ఆయన సురవరం పార్థీవ దేహానికి నివాళులు అర్పిస్తారు. నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు అయిన సురవరం మృతదేహాన్ని సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సందర్శనార్థం హిమాయత్ నగర్‌లోని మగ్దూం భవన్‌లో ఉంచారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సురవరం సుధాకర్ రెడ్డి హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి 10.20 గంటలకు తుదిశ్వాస విడిచారు. ప్రజల సందర్శనార్థం ఆదివారం (ఆగస్టు 24) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయన భౌతిక కాయాన్ని సీపీఐ ప్రధాన కార్యాలయం మఖ్దూం భవన్‌లో ఉంచనున్నట్లు పార్టీ వర్గాల్లు వెల్లడించాయి. అనంతరం ఆయన పార్థీవదేహాన్ని గాంధీ మెడికల్ కాలేజీకిఅప్పగిస్తామని తెలిపారు. అదేవిధంగా ఆయన కళ్లను ఎల్వీ ప్రసాద్ నేత్రాలయానికి దానం చేస్తామని పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోని కొండ్రావుపల్లి గ్రామంలో 1942 మార్చి 25లో జన్మించిన సురవరం.. 1998, 2004లో రెండుసార్లు నల్లగొండ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. సీపీఐ విద్యార్థి విభాగం ఏఐఎస్ఎఫ్ నుంచి మొదలైన ఆయన ప్రస్థానం సీపీఐ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది. చంద్ర రాజేశ్వర్‌రావు తర్వాత ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తిగా సురవరం నిలిచారు. 2012 నుంచి 2019 వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. సురవరం సుధాకర్‌రెడ్డి తండ్రి వెంకట్రామిరెడ్డి స్వాతంత్ర్యసమరయోధుడు. ఆయన తెలంగాణ సాయుధ పోరాటంలోనూ పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి సురవరం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కర్నూలులోని ఉస్మానియా కళాశాల నుంచి బీఏ, ఓయూ నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 1974లో విజయలక్ష్మితో సుధాకర్‌రెడ్డి వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.



# సహజీవనం చేస్తున్న వ్యక్తిని తాడుతో కట్టేసి హత్య చేసిన మహిళ

**జైపూర్:** సహజీవనం చేస్తున్న వ్యక్తి మద్యానికి బానిస అయ్యాడు. అతడి తాగుడు అలవాటును ఆమె భరించలేకపోయింది. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తిని తాడుతో కట్టేసింది. గొంతు నొక్కి హత్య చేసింది రాజస్థాన్‌లోని ఝులావర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 32 ఏళ్ల హరక్‌చంద్ లోధా తన భార్య, పిల్లలను వదిలేశాడు. 30 ఏళ్ల రేఖతో కలిసి గత ఆరు నెలలుగా సహజీవనం చేస్తున్నాడు.కాగా, హరక్‌చంద్ నిత్యం మద్యం సేవించి వచ్చి రేఖతో గొడవపడేవాడు. అయితే అతడి తాగుడును ఆమె భరించలేకపోయింది. ఆగస్ట్ 21న రాత్రి వారిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో మద్యం మత్తులో ఉన్న హరక్‌చంద్ చేతులు, కాళ్లను తాడుతో రేఖ కట్టేసింది. ఆ తర్వాత గొంతునొక్కి అతడ్ని హత్య చేసింది. ఆ రాత్రంతా మౌనంగా ఉన్నది. ఎవరికీ ఈ విషయాన్ని ఆమె చెప్పలేదు.మరోవైపు మరునాడు ఉదయం ఇంటి పనుల్లో రేఖ నిమగ్నమైంది. పొరుగున నివసించే హరక్‌చంద్ సోదరుడు అతడి గురించి అడిగాడు. దీంతో మరణించి మంచంపై ఉన్న హరక్‌చంద్‌ను చూపించింది. అతడి సోదరుడు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో వారు ఆ ఇంటికి చేరుకున్నారు. హరక్‌చంద్ మృతదేహానికి పోస్ట్‌మార్టం తర్వాత కుటుంబానికి అప్పగించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు.



# ఇప్పుడు రక్తం, క్రికెట్ కలిసి ప్రవహిస్తున్నాయా' ప్రధాని మోదీకి సంజయ్ రౌత్ ఘాటు లేఖ

**న్యూ ఢిల్లీ :** ఆసియా కప్‌లో భాగంగా భారత్‌పాకిస్థాన్ దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ అనుమతి ఇవ్వడంపై శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ తీవ్రంగా స్పందించారు. పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడాలన్న నిర్ణయం దేశ ప్రజలకు బాధ కలిగించే అంశమని, ఇది అమానుష చర్య అని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఆయన ఒక లేఖ రాశారు.'పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల రక్తం ఇంకా ఆరనేలేదు. వారి కుటుంబాల కన్నీళ్లు ఇంకిపోనేలేదు. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటం మానవత్వం లేని చర్య' అని సంజయ్ రౌత్ తన లేఖలో పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటం మన సైనికుల పరాక్రమాన్ని అవమానించడమే కాకుండా, కశ్మీర్ కోసం ప్రాణత్యాగం చేసిన శ్యామప్రసాద్ ముఖర్జీతో సహా ప్రతి అమరవీరుడిని అగౌరవపరచడమే అవుతుందని ఆయన విమర్శించారు.ప్రధాన మంత్రి, హోంమంత్రిత్వ శాఖ అనుమతి లేకుండా క్రీడా మంత్రిత్వ శాఖ



ఇంత పెద్ద నిర్ణయం తీసుకోలేదని సంజయ్ రౌత్ తన లేఖలో పేర్కొన్నారు. దేశభక్తి కలిగిన పౌరుల మనోభావాలనే తాను ఈ లేఖలో వ్యక్తపరుస్తున్నానని తెలిపారు. భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగుతున్నాయని, ఒకవేళ మహారాష్ట్రలో జరిగి ఉంటే బాలాసాహెబ్ ఠాక్రే శివసేన వాటిని అడ్డుకుని ఉండేదని అన్నారు. కేంద్రం హిందుత్వం, దేశభక్తి కంటే పాకిస్థాన్‌తో క్రికెట్‌కే ప్రాధాన్యం ఇస్తూ దేశ ప్రజల మనోభావాలను కాలరాస్తున్నదని మండిపడ్డారు.కేంద్రం నిర్ణయాన్ని శివసేన (యూబీటీ) తీవ్రంగా ఖండిస్తోందని రౌత్ స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌ల వెనుక భారీ ఎత్తున బెట్టింగ్, ఆన్‌లైన్ జూదం జరుగుతోందని, ఇందులో చాలామంది బీజేపీ సభ్యుల ప్రమేయం కూడా ఉందని రౌత్ ఆరోపించారు. 'గుజరాత్‌కు చెందిన ప్రముఖ వ్యక్తి జై షా ప్రస్తుతం క్రికెట్ వ్యవహారాలను నడిపిస్తున్నారు. దీని వెనుక బీజేపీకి ఏమైనా ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయా..?' అని ఆయన కృశ్చన్ చేశారు. 'ఒకప్పుడు రక్తం, నీళ్లు కలిసి ప్రవహించవు అని మీరే అన్నారు. మరి ఇప్పుడు రక్తం, క్రికెట్ కలిసి ప్రవహిస్తున్నాయా..?' అని ప్రశ్నించారు.'పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడింది పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థే. ఆ దాడి 26 మంది మహిళల నుదుటి సిందూరాన్ని చెరిపేసింది. ఆ తల్లులు, సోదరీమణుల ఆవేదనను మీరు పరిగణనలోకి తీసుకున్నారా..?' అని రౌత్ తన లేఖలో ప్రధానికి ప్రశ్న వేశారు.

# అదానీ లాజిస్టిక్స్ పార్క్‌కు శంకుస్థాపన చేసిన కేరళ సీఎం



**కొచ్చి:** అదానీ గ్రూపుకు చెందిన లాజిస్టిక్స్ పార్క్‌ను కేరళలోని కలమసారేలో ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర సీఎం పినరయి విజయన్( శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో అదానీ లాజిస్టిక్స్ పార్క్ కీలక మైలురాయి అవుతుందని అధికారులు చెప్పారు. ఇన్వెస్ట్ కేరళ గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు. సుమారు 70 ఎరాల్లో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నారు. తొలి పెట్టుబడిగా సుమారు 600 కోట్లు ఖర్చు చేయనున్నారు. సుమారు 13 లక్షల చదరపు గజాల విస్తీర్ణంలో పార్క్‌ను ఏర్పాటు చేస్తారు. కొత్త టెక్నాలజీకి అనుగుణంగా సమగ్రమైన రీతిలో లాజిస్టిక్స్ సౌకర్యాలు ఉంటాయి.

# 2035 నాటికి ఇండియాకు సొంత స్పేస్ స్టేషన్



**న్యూ ఢిల్లీ :** న్యూఢిల్లీలో జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా జరిగిన సభలో ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ ప్రసంగిస్తూ.. భారత అంతరిక్ష సంస్థ భవిష్యత్తులో చేపట్టనున్న మిషన్లకు సంబంధించిన రోడ్‌మ్యాప్‌ను ప్రకటించారు. ఈ ప్లాన్ ప్రకారం 2035 నాటికి భారతదేశానికి సొంత అంతరిక్ష కేంద్రం, భారతీయ అంతరిక్ష స్టేషన్ ఉంటుందని అన్నారు. ఇందులో భాగంగా 2028 నాటికి మొదటి మాడ్యూల్‌ను ప్రారంభించే లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే, నెక్స్ట్ జనరేషన్ లాంచర్ ప్రధాని మోదీ ఆమోదం తెలిపారని.. 2040 నాటికి భారతదేశం చంద్రునిపై అడుగుపెడుతుందని ఆయన అన్నారుభారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చంద్రుడిపై వ్యోమగామిని దించేందుకు దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగుతోంది. 2040 నాటికి ప్రపంచంలోని ఇతర దేశాలతో సమానంగా భారత్ స్పేస్ టెక్నాలజీలో అభివృద్ధి సాధిస్తుందని ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర దిశానిర్దేశం, దార్శనికతతో ఇస్రో చంద్రయాన్-4 మిషన్‌తో పాటు వీనస్ ఆర్బిటర్ మిషన్‌ను చేపట్టిందని వెల్లడించారు. 2035 నాటికి భారతీయ అంతరిక్ష స్టేషన్ 2040 నాటికి, చంద్రునిపై భారత వ్యోమగామిని దింపడమే లక్ష్యంగా ఇస్రో శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారని అన్నారు. 2040 నాటికి మన దేశపు వ్యోమగామిని చంద్రునిపై పర్యటింపజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఇస్రో ఛైర్మన్ తెలిపారు. అంతరిక్ష పరిశోధనల్లో గగన్‌యాన్ ప్రాజెక్టు కీలక మైలురాయిగా నిలవనుందని ఆయన వివరించారు. ప్రస్తుతం వారు బెంగళూరులోని శిక్షణ కేంద్రంలో ప్రత్యేకంగా ట్రైనింగ్ పొందుతున్నారని వెల్లడించారు. తొలిసారిగా భారత వ్యోమగాములు భూమికి దగ్గర కక్ష్యలో ప్రయాణించి, మూడు రోజుల తర్వాత భూమిపైకి తిరిగి వస్తారని చెప్పారు. ఇక రానున్న కాలంలో శుక్రగ్రహ కక్ష్యలోకి ఉపగ్రహాన్ని పంపించడంపైనా, అంగారకుడిపై ల్యాండర్‌ను దించేందుకు చర్యలు ప్రారంభించినట్టు చెప్పారు.

# భారత్ కీలక నిర్ణయం ఆగస్ట్ 25 నుంచి అమెరికాకు పోస్టల్ సేవలు నిలిపివేత



**న్యూఢిల్లీ:** భారత్ కీలక నిర్ణయం తీసుకున్నది. ట్రంప్ సుంకాల నేపథ్యం లో ఆగస్ట్ 25 నుంచి అమెరికాకు పోస్టల్ సేవలు నిలిపివేయనున్నది. ఈ మేరకు తపాలా శాఖ శనివారం ప్రకటించింది. అమెరికా సుంకాలకు సంబంధించిన మార్పులు ఈ నెల చివరి నుంచి అమలులోకి రానున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో ఆగస్టు 25 నుంచి ఆ దేశానికి పోస్టల్ కన్సైన్‌మెంట్‌లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పోస్టల్ డిపార్ట్‌మెంట్ శనివారం వెల్లడించింది.కాగా, అమెరికా విధించిన టారిఫ్ డ్యూటీ కలెక్షన్ ప్రక్రియపై ఇంకా స్పష్టత రాలేదు. దీంతో ఆగస్ట్ 25 తర్వాత అమెరికాకు పోస్టల్ పార్శిల్స్‌ను తీసుకెళ్లబోమని పలు విమానయాన సంస్థలు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో దీనికి అనుగుణంగా ఆగస్ట్ 25 నుంచి వంద డాలర్లు వరకు విలువైన లేఖలు, పత్రాలు, బహుమతి వస్తువులు మినహా మిగతా అన్ని రకాల వస్తువుల బుకింగ్స్‌ను నిలిపివేస్తున్నట్లు పోస్టల్ డిపార్ట్‌మెంట్ తెలిపింది.మరోవైపు ఇప్పటికే పార్శిల్‌లను బుక్ చేసుకున్న, పంపలేని కస్టమర్లు రీఫండ్ క్లెయిమ్ చేసుకోవచ్చని పోస్టల్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది. 'కస్టమర్లకు కలిగిన అసౌకర్యానికి తపాలా శాఖ తీవ్రంగా చింతిస్తోంది, వీలైనంత త్వరగా అమెరికాకు పూర్తి సేవలను తిరిగి ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అని అధికారిక ప్రకటనలో పేర్కొంది.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే కె.సి. వీరేంద్ర అరెస్టు

**- దాడుల్లో 12 కోట్ల నగదు, బంగారం-వెండి స్వాధీనం**

**కర్ణాటక :** కాంగ్రెస్ ఎమ్మెల్యే కె.సి. వీరేంద్రను శనివారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి.) అరెస్టు చేసింది. మనీలాండరింగ్ కేసులో ఎమ్మెల్యే వీరేంద్రను అరెస్టు చేశారు. శుక్రవారం, వీరేంద్రకు చెందిన అనేక ప్రదేశాలపై ఏకకాలంలో ఈడీ దాడులు చేసింది. ఈ సందర్భంగా 12 కోట్లకు పైగా నగదు, బంగారం, వెండి స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు ఒక కోటి కంటే ఎక్కువ విలువైన విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారుబెంగళూరులోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ఆగస్టు 22, 23 తేదీలలో దేశవ్యాప్తంగా ఒక పెద్ద ఆపరేషన్‌లో అక్రమ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమింగ్ రాకెట్‌ను ఛేదించింది. ఈ కేసు కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లా ఎమ్మెల్యే కెసి వీరేంద్ర, అతని సన్నిహితులకు సంబంధించినది.ఈ దాడిలో 12 కోట్లకు పైగా నగదు స్వాధీనంఈ వ్యక్తులతో శత్రుత్వం ఖరీదైనది.. విరోధం పెంచుకోవద్దన్న చాణక్యగ్యాంగ్‌టక్, చిత్రదుర్గ, బెంగళూరు, హుబ్లి, జోధ్‌పూర్, ముంబై, గోవా సహా 31 ప్రదేశాలలో ఈడీ బృందాలు ఏకకాలంలో దాడులు నిర్వహించాయని వర్గాలు



తెలిపాయి. గోవాలో కూడా పప్పీస్ క్యాసినో గోల్డ్, ఓషన్ రివర్స్ క్యాసినో, పప్పీస్ క్యాసినో ప్రైడ్, ఓషన్ 7 క్యాసినో , బిగ్ డాడీ క్యాసినో అనే ఐదు పెద్ద క్యాసినోలలో ఈడీ సోదాలు నిర్వహించింది.ఈ దాడిలో ఈడీ దాదాపు రూ.12 కోట్ల నగదును స్వాధీనం చేసుకుంది. అందులో రూ.1 కోటి విదేశీ కరెన్సీ ఉంది. అంతేకాదు రూ.6 కోట్ల విలువైన బంగారం, 10 కిలోల వెండి, నాలుగు లగ్జరీ కార్లు ఉన్నాయి. వీటితో పాటు, 17 బ్యాంకు ఖాతాలు, 2 లాకర్లను కూడా స్తంభింపజేసింది.బెట్టింగ్ సైట్ల ద్వారా సంపాదించిన డబ్బుఎమ్మెల్యే వీరేంద్ర కింగ్567, రాజా567 వంటి అనేక ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్‌లను నడుపుతున్నాడని దర్యాప్తులో తేలింది. అతని సోదరుడు కె.సి. తిప్పస్వామి దుబాయ్ నుంచి డైమండ్ సాఫ్టెక్, టిఆర్ఎస్ టెక్నాలజీస్, ప్రైమ్ 9 టెక్నాలజీస్ అనే మూడు కంపెనీల ద్వారా ఈ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు. మరో సోదరుడు కె.సి. నాగరాజ్ , అతని కుమారుడు పృథ్వీ ఎన్. రాజ్ కూడా ఈ పనిలో పాలుపంచుకున్నట్లు చెబుతున్నారు.గ్యాంగ్‌టక్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అరెస్టుఈ దాడుల సమయంలో అధికారులు అనేక ముఖ్యమైన పత్రాలు, ఆధారాలను కూడా కనుగొంది. దీని ప్రకారం అక్రమ ఆదాయాన్ని వేర్వేరు విధాలుగా వైట్ మనీగా చూపించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని స్పష్టమైంది. సమాచారం ప్రకారం ఇటీవల వీరేంద్ర తన సహచరులతో కలిసి గ్యాంగ్‌టక్‌కు వెళ్లాడు. అక్కడ వారు ఒక ల్యాండ్ క్యాసినోను లీజుకు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ సమయంలో సిబ్బంది అతన్ని గ్యాంగ్‌టక్ లో అరెస్టు చేసింది. శనివారం స్థానిక కోర్టులో హాజరుపరిచిన తర్వాత.. %జుణ% అధికారులు వీరేంద్రని బెంగళూరు కోర్టుకు తీసుకెళ్లడానికి ట్రాన్సిట్ రిమాండ్‌ను పొందింది.

# భారత్-పాకిస్థాన్‌ల మధ్య మధ్యవర్తిత్వం వ్యాఖ్యలు.

**. ట్రంప్ వ్యాఖ్యలను ఖండించిన విదేశాంగ మంత్రి**



**ఢిల్లీ:** భారత్ పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు తాము మధ్యవర్తిత్వం చేశామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తీవ్రంగా ఖండించారు. పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సంబంధాల్లో మూడో దేశం జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని ఆయన స్పష్టంచేశారు. ఢిల్లీలో జరిగిన 'ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్ 2025' సదస్సులో జైశంకర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది మే నెలలో భారత్-పాక్ మధ్య నాలుగు రోజులపాటు నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో అమెరికా జోక్యం చేసుకుని సయోధ్య కుదిర్చిందని ట్రంప్ పదేపదే చెబుతున్న మాటల్లో నిజం లేదని అన్నారు. 'పాకిస్థాన్‌తో మా సంబంధాల్లో మధ్యవర్తిత్వాన్ని మేం అంగీకరించబోమని 1970 నుంచి అంటే దాదాపు 50 ఏళ్లుగా దేశంలో ఒక జాతీయ ఏకాభిప్రాయం ఉంది' అని జైశంకర్ అన్నారు.భద్రత, ఆర్థిక సహకారం వంటి రంగాల్లో అమెరికా-పాకిస్థాన్ సంబంధాలు మళ్లీ బలపడుతున్న తరుణంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవలి కాలంలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ రెండుసార్లు అమెరికాలో పర్యటించారు. ఈ పర్యటనల్లో వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, క్రిప్టోకరెన్సీ నిబంధనల వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జైశంకర్ దేశ ప్రయోజనాల విషయంలో తమ ప్రభుత్వ వైఖరిని కూడా స్పష్టం చేశారు.

# ప్రధానిపై సోషల్ మీడియాలో కామెంట్స్ తేజస్వి యాదవ్‌పై మహారాష్ట్ర పోలీసుల కేసు

**బిహార్:** మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పై మహారాష్ట్రలోని గడ్చిరోలీ జిల్లాలో కేసు నమోదైంది. ప్రధాని మోదీపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టారంటూ స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. గడ్చిరోలీ ఎమ్మెల్యే మిలింద్ నరోటే ఫిర్యాదు చేసినట్టు సీనియర్ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. ప్రధాని బిహార్ పర్యటన నేపథ్యంలో తేజస్వి యాదవ్ అభ్యంతరకర పోస్టు పెట్టారని నరోటే ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.ఎమ్మెల్యే నరోటే ఫిర్యాదు మేరకు పోలీసులు తేజస్వి యాదవ్‌పై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 196 (వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడం), సెక్షన్ (పరువుకు భంగం కలిగించడం), 352 (శాంతికి విఘాతం కలిగించే ఉద్దేశంతో అవమానించడం), సెక్షన్ 353 కింద కేసు నమోదు చేశారు.ఇదిలా ఉంటే



యూపీలో కూడా తేజస్విపై కేసు నమోదైంది. షాజహాన్‌పూర్ బీజేపీ మెట్రోపాలిటన్ అధ్యక్షురాలు శిల్పి గుప్తా ఫిర్యాదు మేరకు ఆయనపై బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో తేజస్వి అభ్యంతరకర పోస్టు పెట్టారని శిల్పి గుప్తా తన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఇక బిహార్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనపై మండిపడ్డారు. వారి పాలనను చీకటి యుగంగా అభివర్ణించారు. విద్య, ఉపాధి లేక ఎన్నో తరాలు ఉన్న ఊరిని వదులుకొని పొరుగు ప్రాంతాలకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిహార్‌ను ఆర్జేడీ కేవలం తన ఓటు బ్యాంకుగా మార్చుకుందని మండిపడ్డారు యావత్ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని ప్రధాని అన్నారు. ప్రధాని ఆరోపణలపై తేజస్వి ప్రతి విమర్శలు చేశారు. గయాలో ప్రధాని అసత్యాలు పలికారని అన్నారు. ప్రజలు మాత్రం వీటిని నమ్మరని తేల్చి చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలన వివరాలను కూడా చెప్పాలని సవాలు విసిరారు.

# ధర్మస్థలి కేసు పది రోజుల కస్టడీలోకి విజిల్‌బ్లోయర్



**బెంగుళూరు :** ధర్మస్థలి సామూహిక ఖననాలకు చెందిన కేసులో ఫిర్యాదు ఇచ్చిన విజిల్‌బ్లోయర్ వ్యక్తిని ఇవాళ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ కేసును బయటపెట్టిన వ్యక్తిని సిట్ బృందం పది రోజుల కస్టడీలోకి తీసుకున్నది. బెల్తంగడీ కోర్టులో అతన్ని ఇవాళ హాజరుపరిచారు. పది రోజుల కస్టడీకి కోర్టు ఆదేశించింది. ఫిర్యాదుదారుడు రాసిన లేఖ ప్రకారం 18 పాయింట్లలో.. 17 ప్రదేశాల్లో సిట్ అధికారులు తవ్వకాలు జరిపారు.గత రెండు దశాబ్దాల్లో వందల సంఖ్యలో రేప్, మర్డర్ ఘటనలు జరిగాయని, హత్యకు గురైన వారిని ఖననం చేసినట్లు ఆ ఫిర్యాదుదారుడు పేర్కొనడంతో ఆ కేసు సంచలనంగా మారింది. అయితే చివరకు ఓ కళేబరం దొరికినా.. అది తాను పూడ్చిపెట్టిన వ్యక్తిది కాదు అని అతను చెప్పాడు. పొంతన లేని సమాధానాలు చెప్పిన ఆ ఫిర్యాదుదారుడిని ఇవాళ పోలీసులు అరెస్టు చేశారు.

# ట్రంప్ దెబ్బకు అమెరికాకు భారీగా తగ్గిన వలసలు

**అమెరికా :** అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణంగా వలసలు భారీగా పడిపోయాయి. 1960ల తరువాత తొలిసారిగా అమెరికాలో వలసదారుల సంఖ్య ఏకంగా 1.5 మిలియన్‌ల మేర తగ్గింది. ప్యూ రీసెర్చ్ సెంటర్ ఈ విషయాన్ని వెల్లడించింది. వలసదారుల తగ్గుదల కారణంగా అమెరికా ఆర్థికవ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడొచ్చని అంచనా వేసింది.గురువారం విడుదలైన ఈ అధ్యయనం ప్రకారం, అమెరికాలో జనవరి-జూన్ మధ్యకాలంలో వలసదారుల సంఖ్య ఏకంగా 1.5 మిలియన్‌ల మేర పడిపోయింది. ఫలితంగా మొత్తం వలసదారుల సంఖ్య 53.3 మిలియన్‌ల నుంచి 51.9 మిలియన్‌లకు చేరుకుంది. ఇది నాటకీయ మార్పు అని ప్యూ రీసెర్చ్ సెంటర్ సీనియర్ అధికారి జెఫ్రీ పాసెల్ మీడియాతో వ్యాఖ్యానించారు. ఇది లేబర్ మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపిస్తోందని అన్నారు. వలసలకు అడ్డుకట్ట పడటంతో అమెరికాలో కార్మికుల సంఖ్య సుమారు 7.5 లక్షల మేర తగ్గిందని చెప్పారు.'ఉద్యోగం, ఉపాధి పొందే వయసులో ఉన్న



అమెరికన్ల సంఖ్య పెరగట్లేదు. ఈ నేపథ్యంలో కార్మికుల సంఖ్య పెరగాలంటే వలసలను అనుమతించడం ఒక్కటే మార్గం. దేశంలో పని చేసే వారి సంఖ్య పెరగకపోతే ఆర్థికంగా కష్టమే' అని అన్నారు. వలసదారుల సంఖ్య ఈ స్థాయిలో తగ్గడం మునుపెన్నడూ చూడలేదని కూడా పేర్కొన్నారు. ట్రంప్ చర్యల కారణంగా అక్రమ వలసలు కూడా తగ్గాయని అన్నారు. 2023లో 14 మిలియన్‌లుగా ఉన్న అక్రమ వలసలు ఆ తరువాత క్రమంగా తగ్గడం ప్రారంభించాయని తెలిపారు. ట్రంప్ సర్కారు భారీ స్థాయిలో డిపోర్టేషన్‌లు చేపడుతుండటమే ఇందుకు కారణమని తెలిపారు.వలసలు తగ్గినప్పటికీ వలసదారుల సంఖ్యా పరంగా అమెరికా ఇప్పటికీ ప్రపంచంలో అగ్రస్థానంలో ఉందని అన్నారు. అయితే, దేశ జనాభాలో వలసదారుల వాటా అత్యధికంగా ఉన్న దేశాల్లో కెనడా, యూఏపీ టాప్‌లో ఉన్నాయని చెప్పారు. అమెరికా జనాభాలో వలసదారుల వాటా జనవరిలో 15.8 శాతంగా ఉందని అన్నారు. కానీ జూన్ నాటికి ఇది 15.4 శాతానికి పడిపోయిందని చెప్పారు. ఒకప్పుడు మెక్సికో, సెంట్రల్ అమెరికా నుంచి యూఎస్‌ఏకు వలసలు ఎక్కువగా ఉండేవని, ప్రస్తుతం దక్షిణ అమెరికా దేశాల నుంచి వలసలు పెరిగాయని కూడా జెఫ్రీ పేర్కొన్నారు. వలసదారుల సంఖ్యా పరంగా కాలిఫోర్నియా, టెక్సాస్ ముందు వరుసలో ఉన్నాయని చెప్పారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..